క్లుప్తంగా

మంత్రి హరీశ్‌రావును కలిసిన యూనియన్ నాయకులు



మంత్రితో కార్మిక సంఘం నేతలు

హత్నూర(సంగారెడ్డి): మండలంలోని నస్తీపూర్ శివారులోని లోటస్ చాక్లెట్ పరిశ్రమ నూతన కార్మిక కమిటీ సభ్యులు, యూనియన్ నాయకులు శుక్రవారం మంత్రి హరీశ్‌రావును కలిశారు. యూనియన్ అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ కేవీ జిల్లా అధ్యక్షుడు శివశంకర్ రావుతో కలిసి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరిశ్రమలో కార్మికుల బాగోగులు, పరిశ్రమ పరిస్థితులపై మంత్రి అడిగి తెలుసుకొని, కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వీరేశం, కోశాధికారి సుధాకర్, సిలువేరి వీరేశం పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వండి



జీహెచ్‌ఎంసీ అధికారితో మాట్లాడుతున్న కార్పొరేటర్ కుమార్

పటాన్‌చెరు టౌన్: బాక్స్ డ్రైన్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ కోరారు. శుక్రవారం జీహెచ్‌ఎంసీ పట్టణ చీఫ్ ప్లానర్ దేవేందర్, ఇంజినీర్ జియావుద్దీన్‌ను కలిసి డివిజన్‌లోని సమస్యను వివరించారు. శాశ్వత పరిష్కారానికి బాక్స్ డ్రైన్ నిర్మించాలని, ఇందుకు గాను ఎస్‌ఎన్‌డీపీ కింద నిధులు మంజూరు చేయాలని ఆయన అధికారులను కోరారు. అంబేడ్కర్ కాలనీలో బాక్స్ డ్రైన్‌ను నిర్మించాలని కోరినట్లు తెలిపారు.

మెరుగైన సేవలు అందించాలి



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు మండలం ఇంద్రేశంలో మెడిస్టార్ హస్పిటల్స్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. కార్పొరేట్ ఆస్పత్రులు గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందించాలని వైద్య సంస్థ ప్రతినిధులను కోరారు. వైద్యం వ్యాపారం కాదని, మానవతా దృక్పథంతో సేవలందించాలని ఆకాంక్షించారు. మెడిస్టార్ మేనేజింగ్ డైరెక్టర్లు ఎస్.శివమోహన్ రెడ్డి, ఎస్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



మహా పడిపూజ నిర్వహిస్తున్న స్వాములు

రామచంద్రాపురం(పటాన్ చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో కౌన్సిలర్ మయూరి రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లలితా సోమిరెడ్డి తదితరులు హాజరయ్యారు.

మాలపహాడ్‌కు ఆర్టీసీ సేవలు

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట ఆర్టీసీ బస్టాండ్ నుంచి మండలంలోని మాలపహాడ్ వరకు నూతనంగా బస్ సర్వీస్‌ను ప్రారంభించినట్లు సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేంద్ర తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సంస్థ మనుగడకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్‌ను ఎంపీటీసీ సంతోషగౌడ్ సన్మానించారు. కార్యక్రమంలో కంట్రోలర్ ప్రకాష్, సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ సంతోష్‌గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాస్కులు పంపిణీ

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలం అండూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వీరస్వామి శుక్రవారం మాస్కులను అందించారు. కరోనా సోకకుండా విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వీరస్వామి సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



రామచంద్రాపురం(పటాన్‌చెరు): కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఆలయాలు, ప్రార్థన మందిరాల అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి వెలిమెల సరోజనమ్మ గుట్టపై నిర్వహించిన జాతరలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరోజనమ్మ గుట్టను అభివృద్ధి చేశామని, ఏటా పెద్ద ఎత్తున జాతర నిర్వహించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లలితా సోమిరెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ బీఆర్‌ఎస్ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల అభివృద్ధికి సహకరిస్తా

పద్మశాలీల అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీహెచ్ఈఎల్ పద్మశాలి సంఘం 2023 కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు జనార్దన్, ప్రధాన కార్యదర్శి వీణ నారాయణ, చీఫ్ అడ్వైజర్ చిరంజీవులు, యాదయ్య, బూస రమేష్, రాము, మధుసూదన్, గోపాల్, శ్రీహరి, రవికుమార్, పండరినాథ్ కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

విరాళం అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని వీరన్నగూడ గ్రామంలో నిర్మిస్తున్న ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రూ.13లక్షల విరాళం అందించారు. శుక్రవారం జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు హుస్సేన్‌లు నిర్వాహకులకు నగదును అందించారు. ఈ సందర్భంగా విరాళం అందించిన ఎమ్మెల్యేకు మైనార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం

ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు



బయోవాచర్‌ను పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు

ఝరాసంగం(జహీరాబాద్): అరణ్య సంస్థ ద్వారా సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మండలంలోని బిడెకన్నెలోని అరణ్య శాశ్వత వ్యవసాయ సంస్థలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, కలెక్టర్ శరత్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు సంస్థ సీఈఓ కొప్పుల పద్మ, డైరెక్టర్ కొప్పుల నరసన్న స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్స్‌ను పరిశీలించారు. సాగులో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిడెకన్నె మహిళా రైతులు మంత్రికి వినతిపత్రం అందించారు. ఎస్పీ రమణ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీఎస్ ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, రాష్ట్ర నాయకుడు తన్వీర్, అధికారులు సీహెచ్ ఎల్లయ్య, నర్సింహారావు, శ్రీనివాసరావు, సురేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో సమస్యలు పరిష్కారం

రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చింతా ప్రభాకర్

సదాశివపేట(సంగారెడ్డి): జర్నలిస్టులు ఐకమత్యంగా ఉంటే సమస్యలు పరిష్కారమవుతాయని రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ప్లీనరీ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని పటాన్‌చెరులో జాతీయ స్థాయి ప్లీనరీ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నాయకులు దారాసింగ్, యోగానందరెడ్డి, పరశురాములు, నాగేష్‌గౌడ్, శ్యాం, శ్రీధర్, పట్టణ నాయకులు విశ్వనాథం, వెంకటేశంగౌడ్, నెల్లి శ్రీనివాస్, గణేష్, శేఖర్, మన్సూర్, బీంరావు, సంగమేశ్వర్, సంతోష్, కృష్ణ, వీరు, దేశ్‌పాండె, సుధీర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు,

వైఎస్సార్ పథకాలపై ప్రచారం



పథకాలను వివరిస్తున్న నాయకులు

జహీరాబాద్ టౌన్: మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలపై వైఎస్సార్ టీపీ నాయకులు శుక్రవారం పట్టణంతోపాటు పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. నాయకులు జోన నరేష్, దత్తరెడ్డి, సతీష్‌కుమార్, అభిషేక్, మనోహర్ తదితరులు ఆయా గ్రామాల్లో పర్యటించి వైఎస్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.

క్రికెట్ పోటీలకు అచ్చంపేట ఎమ్మెల్యే బాలరాజు



మ్యాచ్‌ను తిలకిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో జరుగుతున్న జాతీయస్థాయి గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో అచ్చంపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొన్నారు. శుక్రవారం అచ్చంపేట జట్టు మ్యాచ్ ఉండడంతో ఆ టీం తరపున కొద్దిసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, క్రికెట్ కోచ్ సంపత్‌కుమార్, టీఆర్‌ఎస్ నాయకుడు అశోక్ రెడ్డి ఎమ్మెల్యే బాలరాజును సన్మానించారు.

కుంకుమార్చనలు



పూజలు చేస్తున్న మహిళలు

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి శుక్రవారం మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. ప్రతీ ఒక్కరు సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి పూజలు చేపట్టారు.

‘బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం’



మాట్లాడుతున్న సంగప్ప

నారాయణఖేడ్: రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప జన్‌వాడే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఖేడ్ అసెంబ్లీ ప్రభారీ అంబటి బాలేష్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలో నిర్వహించిన బూత్‌స్థాయి కమిటీల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. శనివారం నిర్వహించనున్న సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బూత్ స్థాయి కమిటీ నాయకులతో మాట్లాడతారని, పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసి నడ్డా సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తామని, కార్యకర్తలు సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ రవికుమార్ గౌడ్, ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, బీజేవైఎం పీఆర్టీ జిల్లా కన్వీనర్ రాజశేఖర్‌గౌడ్, బీజేపీ నాయకులు సాయిరాం, సంజీవ్‌పటేల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో బీఎస్పీని బలోపేతం చేద్దాం



మాట్లాడుతున్న సిద్దురావణ్

జహీరాబాద్ టౌన్: గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిద్దు రావణ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని పటిష్ట పర్చడానికి గ్రామ కమిటీలను వేస్తామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అన్ని వర్గాలు, ప్రజలను కలుపుకొని ముందుకు వెళతామని, జహీరాబాద్‌లో బీఎస్పీ జెండాను ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు అలెగ్జాండర్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నాయకులు జుబేర్, ఇక్బాల్, పెంటయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోహీర్ మండల కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు మునువర్ బీఎస్పీలో చేరారు.

‘డబుల్’ ఇళ్లు పంపిణీ చేయాలి



డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: ఖేడ్ మండలం జూకల్ శివారులో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను త్వరగా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని బీఎస్పీ నాయకులు కోరారు. శుక్రవారం బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోర్గి భీమన్న, అధ్యక్షుడు అతిగే జీవన్‌కుమార్, మండలాల బాధ్యులు శంకర్, ప్రకాష్, తుకారాం, గోపాల్‌తో కలిసి జూకల్‌లో నిర్మిస్తున్న డబుల్‌బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎందుకు ఆపుతున్నారని ప్రశ్నించారు. నిర్మాణాల్లో పనులు నాసిరకంగా ఉన్నాయని, అధికారులు చొరవ తీసుకొని పనులు నాణ్యతతో చేపట్టాలని కోరారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం



సభ్యత్వ కార్డులు అందజేస్తున్న వినోద

సదాశివపేట(సంగారెడ్డి): ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం చేస్తామని సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదును చేపట్టారు. సదాశివపేటలో పేదలకు భూములు, ఇళ్ల స్థలాలు ఇప్పించిన చరిత్ర సీపీఐకి ఉందన్నారు. పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సభ్యత్వం స్వీకరించిన మహిళలకు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి.షఫీ, పట్టణ, మండల నాయకులు శంకరప్ప, రమేష్, రాధ, మహిళా సమాఖ్య కార్యదర్శి ఆర్.లక్ష్మి, మనీషా, పోల లక్ష్మి, సత్యమ్మ, గార్లపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శివ మాల ధారణ



జిన్నారం(పటాన్‌చెరు): మాల ధారణలో భక్తులు



కేతకి ఆలయంలో శివ భక్తులు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం గ్రామానికి చెందిన పలువురు శివ భక్తులు శుక్రవారం శివమాల ధారణ చేశారు. బొంతపల్లిలోని శివాలయంలో భక్తులు మాల ధారణ చేపట్టారు. 40రోజుల పాటు శివమాల ధారణ చేపట్టనున్నట్లు స్వాములు తెలిపారు.

ఝరాసంగం(జహీరాబాద్): మహాశివరాత్రి సందర్భంగా కేతకి సంగమేశ్వర ఆలయం, కుప్పానగర్పల్లపల్లి గ్రామ శివారులోని మల్లయ్య గిరి ఆశ్రమంలో 41 రోజుల మండల దీక్ష చేపట్టారు. జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్, వికారాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన సుమారు 500 మంది దీక్షలు చేపట్టారు. మల్లయ్య గిరి ఆశ్రమంలో పీఠాధిపతి బసవలింగ అవధూత గిరి మహారాజ్ చేతుల మీదుగా పలువురు దీక్షలను స్వీకరించారు.

హత్నూర(సంగారెడ్డి): మండల కేంద్రంలోని శివాలయంలో శుక్రవారం శివదీక్ష మాలధారణ నిర్వహించారు. 41 రోజుల మండల దీక్షలో భాగంగా ఆలయంలో అభిషేకం, పూజలు నిర్వహించి మాలాధారణ చేసినట్లు గురుస్వామి ఆంజనేయులు తెలిపారు. ఈ నెల 11న హత్నూర నుంచి పాదయాత్రగా మాలధారణ భక్తులు శ్రీశైలం వెళుతారని పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నేడు సోషల్ టాలెంట్ టెస్ట్

కొండాపూర్(సంగారెడ్డి): వాసవి, మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ, తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు తోపాజి అనంత్‌కిషన్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు 9 గంటలకు సంగారెడ్డిలోని అంబేడ్కర్ భవన్‌కు వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

◆ నేడు వేంకటేశ్వర ఆలయంలో పూజలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని వెంకటాపూర్ శివారు వెంకటేశ్వర ఆలయంలో శనివారం అభిషేకం, నిత్యపూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం తెలిపారు.

◆ స్మారక క్రీడాపోటీలు

పుల్‌కల్(అందోల్): మిన్‌పూర్ మాజీ సర్పంచ్ గంగారపు గోపాల్ వర్ధంతి సందర్భంగా స్మారక క్రీడలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 8న కబడ్డీ, 9న వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు హరికృష్ణ, రాజేశ్, రవి, ప్రశాంత్, వినోద్, విశాల్, శ్రీకాంత్ తెలిపారు. ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని, ఉమ్మడి మండలానికి చెందిన క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.

◆ మోతి మాతకు పూజలు

జహీరాబాద్ టౌన్: బంజారాల ఆరాధ్య దైవ మరిగమ్మ మోతి మాతను శుక్రవారం సామాజిక ఉద్యకారుడు ఢిల్లీ వసంత్ దర్శించుకున్నారు. ఉప్పర్‌పల్లి తండాలో జరుగుతున్న మోతి మాత జాతరలో పాల్గొని పూజలు చేసి, అమ్మవారికి చీరను కానుకగా అందజేశారు.

◆ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నిధులు

నారాయణఖేడ్: మండలంలోని జూకల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.72లక్షలు మంజూరు చేస్తూ మార్కెటింగ్‌శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారని మార్కెట్ కమిటీ చైర్మన్ సువర్ణ షెట్కార్, వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి తెలిపారు. మంజూరైన నిధుల నుంచి మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటికి ఫిక్స్‌డ్ ఆర్వోప్లాంట్, డ్రై ప్లాట్‌ఫాం నిర్మిస్తామని పేర్కొన్నారు.

◆ పాఠశాల నిర్మాణానికి విరాళం

రామచంద్రాపురం(పటాన్ చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో విద్యాభారతి పాఠశాల నిర్మాణానికి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు విరాళం అందించారు. ఈ సందర్భంగా శుక్రవారం రూ.50 వేలను పాఠశాల ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రతినిధులు విరాళాన్ని అందించారు.

◆ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

రాయికోడ్(అందోల్): సంక్రాంతి పండగ సందర్భంగా మండలంలోని పీపడ్‌పల్లి గ్రామంలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు భవాని యువజన సంఘం సభ్యులు తెలిపారు. ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు పోటీలు ఉంటాయని, 12వ తేదీ లోపు రూ.500ల ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. విజేత జట్టుకు రూ.25వేల నగదు, మెమోంటో అందజేస్తామన్నారు. రెండు, మూడో స్థానాల్లో నిలిచిన జట్లకు రూ.12వేలు, రూ.6వేల నగదు, మెమోంటో అందిస్తామన్నారు. క్రీడాకారులకు వసతి, భోజనం ఏర్పాటు చేస్తామని అన్నారు. పూర్తి వివరాలకు 94905 22569, 91826 54983, 95504 73667 నంబర్లలో సంప్రదించాలన్నారు.

◆ భవానీ మాత యజ్ఞం

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని సమీపంలో హోతి(కె) పరిధిలో భవానీ మాత ఆలయంలో పౌర్ణమి సందర్భంగా శుక్రవారం యజ్ఞం నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు కుడంబల్ ఆయి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ గణపతి దీక్షిత్ మహారాజ్ సారథ్యంలో భవానీ మాతకు పూజలు చేశారు. భక్తులకు అన్నదానం, తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్దన్ పాల్గొన్నారు.

స్కీం వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి



మునిపల్లి: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్కీం వర్కర్లు



నారాయణఖేడ్: ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న స్కీం వర్కర్లు



కంది: తహసీల్దార్ కార్యాలయం ఎదుట

స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అందించాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలిపారు.

మునిపల్లి(అందోల్): ఆశ, అంగన్‌వాడీ, ఉపాధి హామీ, ఐకేపీతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనికి సరిపడా వేతనం అందించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ శివకుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఐకేపీ మండల అధ్యక్షుడు మొగులయ్య, రాములు, శేఖర్, నిర్మల, మొగులమ్మ, పావనితో పాటు తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: మండలంలో ఆయా ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు కోరారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు చిరంజీవి మాట్లాడుతూ ప్రభుత్వం స్కీం వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు, బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరి, ఎలీషా, వీణాకుమారి, స్వరూప, ప్రమీల, సుశీల, సువర్ణ పాల్గొన్నారు.

కంది(సంగారెడ్డి): స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్కీం వర్కర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కీం వర్కర్ల వేతనం రూ.26 వేలు చేయాలని, రూ.10వేల పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్, బీమా తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఐకేపీ వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నగేష్, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు జమున, ఆశ వర్కర్ల సంఘం నాయకురాలు మనీల, స్కీం వర్కర్లు వజ్రమాల, సునీత, విజయలక్ష్మి, కృష్ణవేణి, రేణుక, శోభ, ఉమారాణి, కాంతమ్మ, లక్ష్మి, వీరేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అందించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ స్వామికి వినతి పత్రం అందజేశారు. సంఘం నాయకులు అనురాధ, షాహిద, నాగమ్మ, నిర్మల, శాంతమ్మ పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ మండల కార్యదర్శి చంద్రన్న ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డికి వినతి పత్రం అందించారు.

వట్‌పల్లి(అందోల్): స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహసీల్దార్ శంభిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో స్కీం వర్కర్లు మమత, విమల, నరేందర్ జయమ్మ, యాదమ్మ, బాలమణి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.